నేడు నగరపాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. స్పందనకు హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్ని వార్డు, సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 08572- 232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

నేరుగా రిజిస్ట్రేషన్ సేవలు

● క్రయవిక్రయాల్లో కొత్త విధానం

చిత్తూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రిజిస్ట్రేషన్ సేవలు నేరుగా క్రయవిక్రయదారులు చేసుకునేలా జిల్లా కేంద్రమైన చిత్తూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రీమియం రిజిస్ట్రేషన్ కేంద్రం ఏర్పాటు కానుంది స్థిరాస్తి క్రయవిక్రయాల్లో కొత్తవిధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం కొందరు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుముని బ్యాంకుల్లో చెల్లిస్తున్నారు. ప్రైవేట్ సెంటర్లను సేవల ద్వారా ఏపీ సిఎస్ఎంఎస్ వెబ్సైట్లో చలానా రూపంలో జమచేస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించకుండా నేరుగా రిజిస్ట్రేషన్ సేవలను పొందే అవకాశం జిల్లా రిజిస్ట్రేషన్ కేంద్రంలో అందుబాటులోకి రానున్నాయి. ప్రైవేట్ నెట్ సెంటర్లను ఆశ్రయించి ప్రీమియం చెల్లిస్తున్న క్రయవిక్రయదారులు బ్యాంకుల్లో గంటల కొద్ది వేచి ఉండాల్సి వస్తోంది. అంతేకాకుండా సెంటర్ల నిర్వాహకులు అడిగినంత ఇచ్చుకోవాలి. ప్రీమియం సెంటర్లలో ఈ సేవలను పొందేందుకు నిర్ణీత రుసుమును వసూలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రీమియం సెంటర్ల కోసం భవనాల అన్వేషణ కొనసాగుతోంది. రిజిస్ట్రేషన్ శాఖ రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ప్రీమియం సెంట్రల్ సేవలన్ను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా అధికారులు తెలియజేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సేవల్లో అవినీతి లేకుండా కొనుగోలు, విక్రయదారులకు మెరుగైన సేవలు అందించేలా రిజిస్ట్రేషన్ ప్రీమియం సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

నూతన కేంద్రాల్లో సేవలు ఇలా....

క్రయవిక్రయాలపై వినియోగదారులు ప్రీమియం రిజిస్ట్రేషన్ కేంద్రానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజున ఆన్‌లైన్‌లో స్లాట్ ద్వారా నమోదు చేస్తారు. ఆపై వినియోగదారులు కొనుగోలు చేసే ఆస్తి వివరాలని పబ్లిక్ డేటాఎంట్రీ ద్వారా నమోదు చేసుకుంటారు. ఈ ప్రక్రియ డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా జరుగుతుంది. ఆ వివరాలు సబ్ రిజిస్ట్రార్ లాగిన్‌కి చేరుతాయి. ఒకవేళ దస్తావేజుల్లో పొరపాట్లు ఉంటే సబ్‌రిజిస్టర్ పరిశీలించి సవరణ సమాచారాన్ని అందిస్తారు. ఆ తర్వాత క్రయవిక్రయ దారుల ఆధార్ పరిశీలిస్తారు. ప్రీమియం సెంటర్లోనే నిర్ణీత రుసుము చెల్లించిన తర్వాత దస్తావేజులు రిజిస్ట్రేషన్ నమోదు పూర్తవుతుంది. వినియోగదారుడి సెల్ఫోన్ ద్వారా సమాచారం రిజిస్ట్రేషన్ వివరాలను తెలియజేస్తారు. రిజిస్ట్రేషన్ శాఖ అందించిన సమయానికి వినియోగదారులు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి పత్రాలను పొందవచ్చు. క్రయ, లావాదేవీల్లో ఏజెంట్ల ప్రమేయం లేకుండా నేరుగా రిజిస్ట్రేషన్ పొందేలా రిజిస్ట్రేషన్ శాఖలో సంస్కరణలు అమలు కానున్నాయి ఇందులో భాగంగా ప్రీమియం రిజిస్ట్రేషన్ సెంటర్ విధానం అమల్లోకి రానుంది. ప్రీమియం రిజిస్ట్రేషన్ సెంటర్లు రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అమలు చేయనున్నారు. ఇలా ఎంపికైన జిల్లాల్లో చిత్తూరు కూడా ఉంది చిత్తూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా కార్యాలయ పరిధిలో ప్రీమియం రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

అకాల వర్షం.. తీవ్ర నష్టం

● 400 ఎకరాల్లో దెబ్బతిన్న ఉద్యాన పంటలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లావ్యాప్తంగా 464.1 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఉద్యాన పంటల నష్టాన్ని ఉద్యానవన శాఖ అంచనా వేసింది. జిల్లాలోని కుప్పం, వీకోట, బైరెడ్డిపల్లి, పుంగనూరు, గుడిపల్లి, రామకుప్పం, శాంతిపురం మండలాల్లో టమోటా, పటోట, బనానా, బీన్స్, వేరుశనగ, సన్ఫ్లవర్ ,మిర్చి ,క్యారెట్, క్యాలీఫ్లవర్ పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 46,7,99 000 రూపాయలుగా ఉద్యాన శాఖ అంచనా వేసింది.

పెద్దపంజాణిలో...

సోమల: మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వడగళ్ల వర్షానికి టమోటా, బొప్పాయి, కర్బూజా, మామిడి, పూల పంటలకు నష్టం వాటిల్లగా రైతులు ఆర్థికంగా నష్టపోయి నట్టు ఉద్యానవన శాఖ అధికారిణి సంతో షి కుమారి తెలిపారు. మండలంలోని సుమారు 12 ఎకరాల్లో టమోటా పంట నీటమునిగి నష్టం వాటిల్లిందని పంట నష్టం అంచనాలు సిద్ధం చేసి నివేదికలను జిల్లా అధికారులకు పంపించడం జరిగిందన్నారు. సదుం మండలంలో 5 ఎకరాలలో టమోటా, రెండు ఎకరాలలో పూల తోటలు నష్టం వాటిల్లినట్టు తెలిపారు.

పాలసముద్రం: మండలంలో ఆదివారం ఉదయం మెరుపులతో కూడిన వర్షం కురవడంతో రైతులకు అపార నష్టం ఏర్పడినట్లు తెలిపారు. మామి డి పిందెలు, సపోటాలు భారీగా రాలిపోయినట్లు తెలిపారు. ఇటుక బట్టీలు తడిసిపోయినట్లు ఇటుకబట్టీ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

పలమనేరు: రూరల్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా మామిడి తోటల్లో పూత, పిందెలు పూర్తిగా నేలరాలిపోవడమే కాక వర్షానికి చెట్లలోని మామిడి పిందెలకు కూడా గాయాలైనట్లు రైతులు వాపోయారు.

కార్వేటినగరం: శనివారం రాత్రి నుండి ఆదివారం వేకువ జాము వరకు పడిన వర్షానికి చెరకు రైతులు ఎరువులు వేసుకోవాడనికి ఆదునుగా భావిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఓ మోస్తారు గాలులు వీయడం వలన మామిడి కాయలు కింద పడటంతో మామిడి రైతులకు కొంత మేరకు నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు.

వెదురుకుప్పం: మండలంలో ఎర్రగుంటలో ఇంటిపై శనివారం రాత్రి పిడుగు పడటంతో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంటి లోని విద్యుత్ పరికరాలు, మోటార్లు ధ్వంసమైనట్లు గ్రామస్తులు అంటున్నారు. అదేవిధంగా శ్రీరంగ రాజ పురం, గంగాధరనెల్లూరు, పెనుమూరు మండలా ల్లో కూడా మోస్తారు వర్షాలు పడ్డాయి.

పెద్దపంజాణి: మండల వ్యాప్తంగా అకాల వర్షాలు, వడగండ్ల వానతో రైతులు పండించిన పంటల్లో తీవ్రంగా నష్టపోయారు. శనివారం రాత్రి కురిసిన రాళ్ల వర్షం, ఈదురు గాలులతో మండల వ్యాప్తంగా టమోటా, కాలీఫ్లవర్, వరి, అరటి, మామిడి తోటలు మొదలగు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తుర్లపల్లి, కొళత్తూరు, పెద్దారికుంట పంచాయతీల్లోని సుమారు కోటి రూపాయలు మేర నష్టం వాటిల్లినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుర్లపల్లి గ్రామానికి చెందిన రైతులు గణేష్, వెంకటపతి, పవన్ కుమార్, ప్రసాద్‌లకు చెందిన పంటలు వడగండ్ల వర్షంతో తీవ్రం గా దెబ్బతిందని ఈ రైతులకు చెందిన పంటల పెట్టుబడి వ్యయం దాదా పుగా రూ.30లక్షలు ఖర్చు చేసినట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పెట్టుబడి ఖర్చులైనా సాయంచేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా శనివారం రాత్రి 28.2 మిల్లీమీటర్లు వర్షం పాత నమోదైనట్లు స్థానిక తహశీల్దార్ హనుమంతు తెలియజేశారు. రైతులకు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని స్థానిక అధికారులు తెలియజేసినట్లు రైతులు తెలిపారు.

కార్వేటినగరంలో చెరకు..

పాలసముద్రంలో తడిసిన ఇటుక బట్టీలు

పలమనేరులో దెబ్బతిన్న మామిడి పంట

పెద్దపంజాణిలో...

సోమలలో నీట మునిగిన పంట

సోమలలో దెబ్బతిన్న టమోటా

ఆహార భద్రతను కాపాడండి

● జన విజ్ఞాన వేదిక నేతల పిలుపు

పిచ్చుకల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పిచ్చుకలను కాపాడండి.. ఆహార భద్రతను పొందండి అంటూ జనవిజ్ఞానవేదిక, చిత్తూరు నేచర్ లవర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఆదివారం స్థానిక శ్రీరామకష్ణ ఆశ్రమంలో పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిచ్చుకల ఆవశ్యకత పిచ్చుకల వలన పర్యావరణానికి జరిగే మేలు గురించి జనవిజ్ఞాన వేదిక సెక్రటరీ సుధాకర్ విపులంగా వివరించారు. పిచ్చుకలు రైతులకు మిత్రులు పంటలను నాశనం చేసే అనేక రకాల కీటకాలను చంపి పంటలకు మేలు చేస్తుందని తెలిపారు. చిత్తూరు నేచురల్ లవర్స్ నాయకులు మాట్లాడుతూ పర్యావరణం గురించి, పర్యావరణ హితమైన వస్తువులను గురించి విపులంగా మురళి తెలియజేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొని పనికిరాని వస్తువులతో తయారు చేసిన వివిధ రకాల ఆకతులను కళాఖండాలను ప్రదర్శించారు. ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులందరూ ప్రకతితో మమేకం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నేచర్ మురళి, రమేష్, ఆడిటర్ శివకుమార్ సారు, వెంకటరత్నం, వేలు, వివిధ పాఠశాలల విద్యార్థులు, జన విజ్ఞాన వేదిక సభ్యులు సుధాకర్, ఉమాపతి, విజయ్ కుమార్, అరుణ్ శివప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న విద్యాదీవెన అందజేత

● తల్లుల ఖాతాల్లోకి రూ. 20.94 కోట్లు జమ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల ఆదివారం జరిగింది. జిల్లాలో 35,114మంది విద్యార్థులకు రూ.20.94కోట్లు 31,979 మంది తల్లుల ఖాతాలకు జమ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నుంచి బటన్‌నొక్కి నిధులు జమచేసే కార్యక్రమాన్ని నిర్వహించగా ఈకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌లోని డిఆర్‌డిఏ సమావేశపు మందిరంలో వర్చువల్ విధానంలో వీక్షించారు. జిల్లాలో అర్హులైన వారికి జగనన్న విద్యాదీవెన పథకానికి సంబంధించిన లబ్దిని చేకూర్చే కార్యక్రమం కు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర ఎస్.వెంకటేశ్వర్, సంబంధింత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి

జిల్లాలో సాంఘీక సంక్షేమశాఖ కింద 7,858 మంది విద్యార్థులకు రూ.5,91, 98,165, గిరిజన సంక్షేమశాఖ కింద 682మంది విద్యార్థులకు రూ.31,42,350, వెనుకబడిన కులాల సంక్షేమశాఖ కింద 15,882మంది విద్యార్థులకు రూ.8,08,42,239, ఆర్థికంగా వెనుకబడిన కులాల సంక్షేమం కింద 4,866 మంది విద్యార్థులకు రూ.3,52, 99,763, కాపు కులాల సంక్షేమం కింద 3,452మంది విద్యార్థులకు రూ.1,94,29,623, ముస్లిం మైనారిటీ సంక్షేమం కింద 2,324 మంది విద్యార్థులకు రూ.1,11,99,616, క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమం కింద 50మంది విద్యార్థులకు రూ.2,80,336 జమ కాబడింది. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన పథకం పూర్తి ఫీజురీయంబర్స్మెంట్ అని, ప్రభుత్వం విద్యా, వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి రాజ్యలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి చిన్నారెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జగనన్న విద్యాదీవెన చెక్కును అందిస్తున్న జాయింట్ కలెక్టర్

అక్రమ రవాణాను అడ్డుకుంటాం

● మూడు రాష్ట్రాల పోలీసుల సమావేశంలో నిర్ణయం

క్రైమ్ మీటింగ్‌లో పోలీసు ఉన్నతాధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం పలమనేరు ఎస్‌డిపిఓ సుధాకర్‌రెడ్డి, కెజిఎఫ్ జిల్లా ఎస్పీ ధరణీ దేవి, ఇతర అధికారులతో కెజిఎఫ్‌లో గల బిఈఎంఆర్ గెస్ట్‌హౌస్‌లో బోర్డర్ క్రైం సమావేశం నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల బోర్డర్‌లలో జరిగే అక్రమ రవాణాను అరికట్టేందుకు మూడు రాష్ట్రాలలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు బోర్డర్లలో జరుగుతున్న అన్ని అక్రమ రవాణాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను గురించి సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రం వైపు అక్రమంగా జరిగే రేషన్ బియ్యం, గంజాయి రవాణా, కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు అక్రమమద్యం రవాణాను అరికట్టేందుకు తగు చర్యలను తీసుకోవాలన్నారు. అలాగే అంతర్రాష్ట్ర నేరగాళ్ళ నేరాలను అరికట్టేందుకు, ఎన్‌బిడబ్ల్యూఎస్ పెండింగ్ కేసులు, గుర్తుతెలియని మతదేహాలు, మిస్సింగ్ కేసులు, ఇతర బోర్డర్ క్రైమ్‌ల గురించి తీసుకోవాల్సిన చర్యలు గురించి సమావేశంలో చర్చించారు. సమావేశంలో కేజిఎఫ్ డిఎస్పి రమేష్, కృష్ణగిరి, కోలార్ జిల్లా డిఎస్పిలు, కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్, రియాజ్ అహ్మద్, రాళ్ల బదుగురు ఎస్సై మునస్వామి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల అరెస్టు దారుణం

● కుప్పంలో అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలి ● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలోని కుప్పం, రామకుప్పంలో పోలీసులు అత్యుత్సాహం చూపి అంగన్వాడీలను అరెస్టు చేయడం దారుణమని వారిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు గంగరాజు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని చెప్పి హామీలు ఇచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీలను మర్చిపోవడం దారుణమన్నారు. హామీలను అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడానికి అంగన్వాడీలు బయలుదేరితే వారిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైన రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి రాలేదని విమర్శించారు. మహిళలను చూడకుండా పోలీస్ స్టేషన్లకి తరలించడం, భోజనాలు కూడా పెట్టకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయని ఏ ప్రభుత్వం కూడా మనుగడ లేదని ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జిల్లాలో అనేకచోట్ల అంగన్వాడీలపై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

అరెస్టులు, నోటీసులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు, రోడ్‌షోలు, సభలు, సమావేశాలు జరుపుకూడదని ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ధర్నాలు నిరసనలు సమావేశాలు నిర్వహించకూడదని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చీకటి జీవో 1ని విడుదల చేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు నష్టం కలిగే జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష పార్టీలు పిలుపు ఇవ్వడంతో పార్టీ కార్యకర్తలు, కార్మిక సంఘాలు 20న విజయవాడకు తరలి వెళ్ళనున్నారని ఇది తెలిసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందు జాగ్రత్తగా పోలీసులను ఉపయోగించి విజయవాడకు రాకుండా కార్యకర్తలను అడ్డుకోవడం, నోటీసులు ఇవ్వడం ద్వారా పోరాటాలు, ఉద్యమాలు ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా అన్నివర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి ప్రభుత్వం దురుదేశ్యంతో విడుదల చేసిన జీవో 1 వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

స్వచ్ఛ చిత్తూరు దిశగా పారిశుధ్య కార్యక్రమాలు

● నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్వచ్ఛ సర్వేక్షన్ 2023 అవార్డు సాధించేలా చిత్తూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సేవలు అందిస్తూ అవార్డు సాధిస్తుందని నగర కమిషనర్ అరుణ ధీమా వ్యక్తం చేశారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. చిత్తూరు నగర పరిధిలోని 50 డివిజన్లో 510 మంది పారిశుద్ధ్య కార్మికులు సేవలందిస్తున్నారు. ఇంటింటా చెత్తసేకరణ కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోంది. ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజు చెత్తను సేకరించి కంపోస్ట్ యార్డ్‌కు తరలించడం జరుగుతోంది.

చిత్తూరు నగరాన్ని ఆహారకరంగా తీర్చి దిద్దేందుకు గంగినేనిచెరువులో పార్కును రూ.80 లక్షలతో ఆధునికరించడం జరిగింది. నగరం నడిబొడ్డులో ఉన్న గాంధీ విగ్రహం సర్కిల్‌ను రకరకాల పూలచెట్లతో అత్యంత సుందరంగా ఆధునీకరించడం జరిగింది. నగర కార్పొరేటర్ల సహకారంతో చిత్తూరు నగర అభివద్ధి పనులు చేపడుతున్నాము.

ప్రజాశక్తి: నగర శాశ్వత నీటిపరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

కమిషనర్: దీర్ఘకాలికంగా చిత్తూరును తాగునీటి సమస్య వెంటాడుతోంది. శాశ్వత నీటి సదుపాయం కల్పించేలా అమత్ పథకం కింద రూ.271కోట్లు ఖర్చుచేసి స్థానిక కైలాసపురం వద్ద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, దామలచెరువు అడవిపల్లి రిజర్వాయర్ వద్ద కెసిఎస్ఆర్ ఏజెన్సీ పైప్‌లైన్ నిర్మాణాలను చేపడుతున్నాం. నిర్మాణపనులు 25శాతం పూర్త య్యాయి. అడవిపల్లి రిజర్వాయర్ నుంచి కైలాస పురం ఓవర్ హెడ్ ట్యాంకు పైపులైన్ ద్వారా నీటిని తరలించి అక్కడి నుండి చిత్తూరులోని నివాసాలకు 24గంటలు తాగునీటిని అందించడం జరుగుతోంది.

ప్రజాశక్తి: వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందంటూ ఫిర్యాదులు అందుతున్నాయి. నగరపాలక సంస్థ తీసుకున్న చర్యలు ఏమిటి?

కమిషనర్: నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉందంటూ కొన్నిప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. నగరంలోని 32, 38 డివిజన్‌ల్లో తిరుపతికి చెందిన అనిమల్ బర్త్ కంట్రోల్ విభాగం సిబ్బంది 40 వీధికుక్కలను పట్టుకొని తిరుపతికి తరలించి శాస్త్ర చికిత్స అనంతరం తిరిగి తీసుకొచ్చి వదిలేయడం జరిగింది. ఇతర డివిజన్లోనూ వీధి కుక్కలను పట్టుకొని చికిత్సలు చేసేందుకు అనిమల్ బర్త్ కంట్రోల్ అధికారులతో సంప్రదిస్తున్నాం.

ప్రజాశక్తి: ఆస్తిపన్ను వసూలు కోసం ఎలాంటి విధానాన్ని అవలంభిస్తున్నారు?

కమిషనర్: నగరపాలక సంస్థ అభివద్ధి పనులు చేపట్టాలంటే ప్రజల నుంచి వసూలు అయ్యే ఆస్తిపన్నులు కీలకం అనే విషయాన్ని ప్రజలు గమనించాలి. సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి నగర అభివద్ధికి తోడ్పాటు అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం పన్నుల వసూళ్లపై ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నాం. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న ఆస్తిపన్ను బకాయిదారులకు నోటీసులు అందించడం జరుగుతుంది. ఆస్తిపన్ను వడ్డీమాఫీ చేసేలా ప్రభుత్వం జీవో నెంబర్ 34 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం ఈనెల 31వ తేదీ లోపు వడ్డీమాఫీతో ఆస్తిపన్ను చెల్లించే అవకాశం కల్పించింది. వన్‌టైం సెటిల్మెంట్ అంటే బకాయి ఉన్న ఆస్తి పన్నును పూర్తిగా వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం ఉంటుంది. నగరపాలక సంస్థకు రాకుండగా నేరుగా చెల్లించేలా బార్కోడ్ విధానాన్ని నూతనంగా తీసుకురావడం జరిగింది. ఈఅవకాశాన్ని చిత్తూరు నగరంలోని ఆస్తిపన్ను చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజాశక్తి: పారిశుధ్య కార్మికులకు సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

కమిషనర్: చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో 510మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. ఇటీవల పారిశుధ్య కార్మికులకు నూనె, సబ్బులు పంపిణీ చేశాము. అలాగే ఈనెల 15వ తేదీ సిఎంసి వైద్యుల ద్వారా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి చిత్తూరు నగరపాలకు సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది 320మందికి ఉచిత వైద్య పరీక్షల నిర్వహించి మందులు అందించడం జరిగింది.

ప్రజాశక్తి: కల్తీ ఆహార విక్రయాలపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

కమిషనర్: కల్తీ ఆహార విక్రయాలపై నగరపాలక సంస్థ విస్తతంగా తనిఖీలు చేయడం జరుగుతోంది. కల్తీ ఆహారం విక్రయిస్తున్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లపై చర్యలు తీసుకుంటున్నాము.

ప్రజాశక్తి: స్పందనలో వస్తున్న సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నారు?

కమిషనర్: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. అలాగే వార్డు సచివాలయాల్లో కూడా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. స్పందన ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని క్రిందిసాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరుగుతోంది.

ప్రజాశక్తి: జగనన్న గహనిర్మాణ పథకం ఎలా అమలవుతోంది?

కమిషనర్: ఏప్రిల్‌లో జరిగే ఉగాది పండుగ నాటికి సామూహిక గహప్రవేశాలకు జగనన్న గహనిర్మాణ లబ్ధిదారులను సిద్ధం చేస్తున్నాం. త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని కోరుతున్నాం. మౌలిక వసతులు అవసరమైన కాలనీలకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతోంది.

పెద్దబైలులో పశువుల పండుగ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లి పంచాయతీ, పెద్ద బైలు గ్రామంలో ఆదివారం పశువుల పండుగ జరిగింది. ఈ పోటీల్లో పాల్గొనడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పశువులు అధిక సంఖ్యలో వచ్చాయి. వాటి యజమానులు పశువులను దుద్దెలో కట్టేసి, వాటి కొమ్ములకు పట్టీలను కట్టారు. ఈ బహుమతులను చేజిక్కించుకునేందుకు యువకులు అల్లీలో పోటీపడ్డారు. కొన్ని పశువులను యువకులు నిలువరించి వాటి కొమ్ములకు కట్టిన బహుమతులను చేజిక్కించుకొని ఆనందంతో కేరింతలు పెట్టారు. కొన్ని పశువులు యువకులకు చిక్కకుండా పరుగులు తీశాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గ్రామస్తులు అన్నదానం చేశారు.

వీధి దీపాల ఏర్పాటు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీలోని తొమ్మిది గ్రామాలలో సర్పంచి చంద్రకళ ఆధ్వర్యంలో వీధి దీపాలను పంచాయతీ సిబ్బంది ఆదివారం ఏర్పాటు చేశారు. గొల్లపల్లి, చింతల వారి పల్లి, ఎగువపల్లి, బురుజు పల్లి, నవాబుపేట, నెల్లిమంద, వరగాని పల్లి, కమ్మపల్లి, తెట్టుపల్లి గ్రామాలలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో కొన్ని వీధి దీపాలు బాగు చేసినట్లు మరికొన్ని కొత్తవి వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కార్మికులు పాల్గొన్నారు.

నేడు గంగ జాతర

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం పంచాయతిలో, బూరగ మంద పంచాయతీలో ఆది, సోమవారాలలో గంగ జాతర నిర్వహించేందుకు గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. సదుం గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో అమ్మవారి మట్టి విగ్రహాన్ని ఆదివారం రాత్రి ప్రతిష్టించి సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, జంతు బలులు, పొంగళ్ళు సమర్పించి తమ మొక్కులను తీర్చుకుంటారు. బూరగమంద లోనూ నడివీధిలో గంగమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించి జంతు బలులు ఇచ్చి మహిళలు పొంగళ్ళు సమర్పించి పూజలు నిర్వహిస్తారు. రెండు పంచాయతీలలోనూ సాయంత్రం అమ్మవారి మట్టి విగ్రహాన్ని సమీపంలోని చెరువులో నిమజ్జనం చేయడంతో గంగ జాతర ముగుస్తుంది. కాగా రెండు పంచాయతీలలోనూ రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ చేయడంతో పండుగ శోభ సంతరించుకుంది.

జిల్లా గాండ్ల సంఘం ఉపాధ్యక్షులుగా గోవిందస్వామి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: జిల్లా గాండ్ల సంఘం ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని తీర్థం గ్రామానికి చెందిన జి గోవింద స్వామి ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. తిరుపతిలో ఆదివారం జిల్లా గాండ్ల సంఘ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా చిత్తూరు మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ కుమారుడు భూపేష్ ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. గోవింద స్వామి ఎంపికపై మండలంలోని గాండ్ల సంఘ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

లక్ష్మీనారాయణునికి కల్యాణోత్సవ పూజలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామికి కల్యాణోత్సవ పూజలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం ఉత్సవ మూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ మన్నారాయణులకు పట్టువస్త్రాలు, పూలహారాలతో అలంకరణలు చేశారు. ఈపూజలకు తమిళనాడు రాష్ట్రం అంబత్తూరు క్రిష్ణాపురంకు చెందిన మీనాక్షి, శ్రీనివాసన్ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. అనంతరం వారికి ఉభయదారులకు పట్టువస్త్రాలతో సన్మానం చేసి, స్వామి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్లా వెంకటేష్‌లురెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రైతు బిడ్డకు గేట్ ఆలిండియా ర్యాంక్

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: బద్దలవారిపల్లెకు చెందిన అమరనాథ్‌రెడ్డి, రాజేశ్వరి దంపతుల రెండో కుమారుడు బద్దల సాయికుమార్‌రెడ్డి ఫిబ్రవరి ఐదున జరిగిన ఆలిండియా గేట్ ఎగ్జామ్‌లో సీఎస్సీలో ఆలిండియా 107వ ర్యాంక్ సాధించాడు. సాయికుమార్‌రెడ్డిని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

మల్లమ్మకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలోని తెలుగు అధ్యయన శాఖ పరిశోధక విద్యార్థి మైతాపు మల్లమ్మకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు అధ్యయన శాఖ సీనియర్ విశ్రాంత ఆచార్యులు పేట శ్రీనివాసులు రెడ్డి మార్గదర్శకత్వంలో " జూపాక సుభద్ర రచనలు : పరిశీలన " అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. మల్లమ్మ పలు జాతీయ అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించినట్లు తెలిపారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు వివరించారు. మైతాపు మల్లమ్మకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

శ్మశాన ముఖ ద్వారానికి తాళం

● ముళ్ల పాదలతో నిండిన రుద్రభూమి ● పట్టించుకునే వారు లేరు..! ● సొంత పొలాలలో ఖననం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మనిషి ఎన్నో కష్టాలు, సుఖ, దుఃఖాలను ఎదుర్కొని చివరి మజిలీలో ఖననం చేయాలంటే అడ్డంకులు తప్పడం లేదు. అక్కడ శ్మశానం ముళ్ల పొదలతో నిండి ముఖద్వారానికి తాళం వేసిన వైనం కనిపిస్తుంది. గ్రామస్తులకు అందుబాటులో లేక వారి సొంత పొలంలోనే ఖననం చేసుకుంటున్నారు. శ్మశానం స్థలం కొంతవరకు ఆక్రమణలకు గురైందంటూ స్థానికులు చెబుతున్నారు. గ్రామస్తుల వివరాల మేరకు... మండలం లోని కొమరగుంట గ్రామంలో శ్మశాన వాటిక ఉంది. ఇది ఆ గ్రామానికి వెళ్లే మెయిన్ దారిలో ఉంది. ఈ గ్రామంలో సుమారుగా వంద కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నాయి. గతంలో ఎవరైనా చనిపోతే ఇక్కడే అంతిమ సంస్కారాలు చేసేవారు.

ముళ్లపొదలతో నిండిపోయిన కొమరగుంట శ్మశాన వాటిక

అన్ని సౌకర్యాలు ఉన్నా.. అడ్డంకులు

కొమరగుంట శ్మశాన వాటిక సుమారుగా రెండు ఎకరాల వరకు ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. అంతిమ సంస్కారాలు చేసేటందుకు బంధువులు ఉండేటందుకు గతంలో ప్రభుత్వాలు అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించారు. అయితే శ్మశాన వాటిక భూమిని చుట్టుపక్కల ఉన్న రైతులు ఆక్రమించుకున్నారు. ప్రస్తుతం బండ మాత్రం మిగిలి ఉంది. ఎవరైనా చనిపోతే ఖననం చేసేందుకు గొయ్యి కూడా తెగదు. దీంతో వారి వారి పొలాల్లో చనిపోయిన వారిని ఖననం చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రెవిన్యూ వారు స్పందించి తమ గ్రామంలోని శ్మశాన వాటికను సర్వే చేసి, దురాక్రమణ కాకుండా హద్దులు నిర్ణయించి తమ గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మానవ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-పలమనేరు: సమాజంలోని ప్రజలందరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పలమనేర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా పేర్కొన్నారు. అందులో భాగంగా గంగవరం మండలం రొంటకుంట్ల గ్రామంలో జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మానవ హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని వివరించారు. జిల్లా సహాయ కార్యదర్శి వేలాయుధం మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు నామమాత్రంగా ఉపయోగపడటం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం దేశంలోని ప్రజలు కుల, మతాలకు అతీతంగా పోరాడి బ్రిటీష్ వారిని తరిమి కొట్టి రాజ్యాంగంతో మానవ హక్కులను నిర్మించుకుంటే వాటిని నేటి పాలకులకు అనుకూలంగా మలుచుకొని ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని విమర్శించారు. నాటి ప్రజలు స్వాతంత్ర్యం కోసం పోరాడితే నేటి ప్రజలు హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం వచ్చిందని ఘాటుగా ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, మహిళలపై దాడులు జరుగుతుంటే ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో మాట్లాడలేకపోవడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంటకుంట్ల గ్రామంలో దళితులపై అగ్రకుల పెత్తందారులు వివక్షకు గురిచేస్తున్నారని ఈ విషయంపై ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని గుర్తు చేశారు. అదేవిధంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో జేపీ ఫౌండేషన్ చేస్తున్న అన్నదానాన్ని అక్కడి పెత్తందారులు అడ్డుకోవడం సబబు కాదన్నారు. అగ్రకులాల వారే అన్నదానం చేయాలని ఏ రాజ్యాంగంలో ఉందని నిలదీశారు. అహంకారులు అన్నదాన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం మానుకోవాలని లేనిపక్షంలో సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అనంతరం 11 మందితో గ్రామ కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, రాజమణి, భూదేవి, హేమలత, బాలరాజు, సరస్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యం పెంపునకు కృషి

ప్రముఖ రచయిత భూమన్

సేవలందించిన వారిని పురస్కారాలతో సత్కరించిన దృశ్యం

ప్రజాశక్తి-పలమనేరు: సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ రచయిత భూమన్ తెలిపారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళా మందిరంలో జరిగిన ఉగాది సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం పురోగమించడానికి బదులు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమన్నారు. విద్యావంతులు సాహిత్యాన్ని బాగా చదివి సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు. శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య కుసుమకుమారి మాట్లాడుతూ చిన్న పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు. ఈ విషయంలో తులసీనాదం నాయుడు, పుష్ప దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవ చేస్తున్న 25 మందిని ఉగాది పురస్కారాలతో సత్కరించారు. పద్యాల పోటీలలో గెలుపొందిన 20 మంది విద్యార్థులకు జ్ఞాపకాలు, ప్రశంసా పత్రాలు, పుస్త కాలను బహుమతిగా అందించారు. వీరితో పాటు ఎంఎస్ మణి స్మారక పురస్కారాన్ని కుమార్ స్వామి రెడ్డికి, గీతాంజలి స్మారక పురస్కారాన్ని డాక్టర్ మౌనిక, ఖాదర్ ఖాన్ స్మారక పురస్కారాన్ని తులసి నాదం నాయుడుకు, జొన్నవిత్తుల రామకష్ణ స్మారక పురస్కారాన్ని అత్తలూరి విజయలక్ష్మి కి, సజన సాహితీ పురస్కారాన్ని డాక్టర్ కవిత శ్రీకి, కోటిరెడ్డి స్మారక పురస్కారాన్ని రామిరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ఆచారి, శివశంకర్, విమల, షంషేర్ ఖాన్, మాధవరెడ్డి, పలమనేరు బాలాజీ, గురుమూర్తి, జొన్నవిత్తుల శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-యాదమరి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నేతలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాణ సంచా పేల్చి విజయంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, జిల్లా కార్యదర్శి టి హేమగిరి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు, సర్పంచ్ హేమయ్య నాయుడు, బీసీ సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు ధరణి ప్రకాశ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు గుణశేఖర్ రాయల్, బీసీ సెల్ అధ్యక్షుడు గోపి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజి, మహిళా అధ్యక్షురాలు చిత్ర, ప్రధాన కార్యదర్శి నవనీత, ములగూరు లక్ష్మి, నేతలు వరదరాజుల మందడి, వేణుగోపాల్ నాయుడు, వెంకటేష్ గౌడ్, సునీల్, జగదీష్, రాజేంద్ర నాయుడు, రమేష్ యాదవ్, ఆశీర్వాదం, షణ్ముగం, శ్రీరాముల మందడి, మోహన్, రవీంద్రారెడ్డి, తులసిరామ్ చౌదరి, వినయ్ చౌదరి, గోవిందరాజులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ ఆహ్వాన సమావేశం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని పుంగునూరు-పలమనేరు రహదారిలో ఉన్న శ్రీ సాయి బాలాజీ టవర్స్ నందు ఈనెల 22వ తేదీ ఉగాది పండుగ సందర్భంగా శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో ఆత్మీయ ఆహ్వాన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని, ప్రస్తుతం మానవ జీవనం ధనార్జన పైనే ఆధారపడి ఉంది. సంపాదనతో పాటు యోగా ముఖ్యమని, దీనివల్ల మానవులు ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా, ఆలోచన రహితంగా జీవనం సాగించడానికి సులభతరం అవుతుంది అన్న నినాదంపై అవగాహన కలిగించడంతోపాటు ఉగాది వేడుకలు జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

గుండెపోటుతో తాపీ మేస్త్రి మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపలం పంచాయతీ నక్కలాంపల్లి గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి సి.ధనంజయలు(43) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. తాపీ మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు ధనంజయలు. అతను మృతి చెందడంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-యాదమరి: మ్యాక్సీ ట్రాక్ ప్లస్ వాహనంతో సహా ఎర్రచందనంను అటవీ శాఖ ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం డీఎఫ్ఓ కిరణ్ ఆదేశాల మేరకు సమాచారదళ నిఘా విభాగం అత్యంత విశ్వనీయ సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. మండలంలోని వరిగపల్లి ఫ్లై ఓవర్ బెంగళూరు-తిరుపతి బైపాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉదయం 5 గంటల ప్రాంతంలో వాహనంపై అనుమానం రావడంతో సిబ్బంది ఆపారు. సదురువాహన డ్రైవరు వాహనాన్ని వదిలి పారిపోయాడు. అందులో మరో వ్యక్తి వాహనం నుండి తప్పించుకున్నాడు. సదురు వ్యక్తుల కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించగా కనిపించలేదు. వదిలి వెళ్ళిన వాహనం బులోరా మ్యాక్స్ ఏపీ03టిసి0470 గా ఉంది. వాహనాన్ని పరిశీలించగా ప్రభుత్వ అనుమతులు లేకుండా వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 9 ఎర్రచందన దుంగలను పీలేరు ఫ్లేయింగ్ స్క్వాడ్ వారు కార్యాలయానికి తరలించారు. ఈ ఎర్రచందనం దుంగలు 269 కేజీలు ఉన్నట్లు, వాహనంతో సహా రూ.11 లక్షల విలువ ఉంటుందని అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో ఎన్ వెంకటరమణ, ఫారెస్ట్ సిబ్బంది ప్రతాప్, కుప్పయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ చెన్నపట్నం చెరువు డ్యాం వద్ద పెద్దపంజాణి మండలానికి చెందిన ఓ వ్యక్తి నుండి కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్ల 20 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన కందూరు గ్రామంలో ఆది, సోమవారాలలో నిర్వహించనున్న గంగమ్మ జాతరకు బలి ఇవ్వనున్న బలిపోతును గ్రామంలో ఆదివారం ఊరేగించారు. ప్రతి ఇంటికీ బలిపోతును తిప్పగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి సామాగ్రిని నిర్వాహకులకు అందజేశారు. అమ్మవారి మట్టి విగ్రహాన్ని నిలిపే గ్రామ చావిడి ప్రాంతంలో జాతర సందర్భంగా విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణలు చేశారు. ఆదివారం రాత్రి అమ్మవారి మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు చేసి పొంగళ్ళు పెట్టి సాయంత్రం అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

కళాకారులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మొగిలి గ్రామంలోని కోలా కట్ల కళాకారులకు చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం బైరెడ్డిపల్లి మండలం గొల్ల చీమలపల్లి గ్రామానికి చెందిన సంప్రదాయ కళా పరిరక్షణ సమితి మడవాలి చిరంజీవి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలం రాగిమాన పెంట గ్రామానికి చెందిన డాల్ భాను ఆధ్వర్యంలో తిరుమలలో జరిగిన కోలా కట్ల ప్రదర్శనకు ఉగాది ఉత్తమ పురస్కార అవార్డు అందుకుందన్నారు. అదేవిధంగా గ్రూప్‌లోని మహిళలందరికీ పలమనేరుకు చెందిన శ్రీపురం సీతారామయ్య చీరల వితరణ చేశారన్నారు. గ్రామాల్లో ప్రాచీన కళలు అడుగంటి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామంలోని ఆలయాల్లో ప్రజలతో కలిసి ప్రాచీన కళలను పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం డాల్ భాను గ్రూప్ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవిలాల శ్రీధర్, రామకష్ణ, నంద్యాల సంకుల, జయయ్య, రామ సుబ్రహ్మణ్యం, కరణం సంక్షేమ సంఘం సభ్యులు శంకర, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన శ్రీకాంత్‌ను తన నివాసంలో ఆదివారం స్థానిక తెలుగు తమ్ముళ్లు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తన విజయానికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తనీ గుర్తుంచుకుంటానని తెలిపినట్టు స్థానిక టీడీపీ నాయకులు మీడియాకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బట్టే చాణిక్య ప్రతాప్, గంగాధర నెల్లూరు మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చందు, స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం మార్చి 21 పురస్కరించుకొని విద్యార్థులకు " పర్యావరణ సుస్థిరత కొరకు అడవుల యొక్క పాత్ర " అనే అంశంపై వ్యాసరచన పోటీలను విద్యార్థులకు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ష శాస్త్ర విభాగాధిపతి ఆచార్య సావిత్రమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ అటవీ దినోత్సవం ఎస్వీయూలో మార్చి 21వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మార్చి 21, 2023 అంతర్జాతీయ అటవీ దినోత్సవం భాగంగా ఎస్వియు వక్ష శాస్త్ర విభాగంలో విద్యార్థులకు "పర్యావరణ సుస్థిరత కోసం అడవుల పాత్ర" పైన వ్యాసరచన పోటీ, మొక్కల చిత్రాల పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్వియు, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

ఎమ్మెల్సీ మురళీని కలిసిన రజక నాయకులు

ప్రజాశక్తి-కోట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మేరిగ.మురళీధర్ మొదటిసారిగా గూడూరుకు వస్తున్న సందర్భంగా గూడూరులోని సి.ఆర్.రెడ్డి కల్యాణ మండపంలో ఆత్మీయ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుపూరు జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కోటేశ్వరబాబు

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను ఆదివారం తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితుల సమస్యలను గురించి కోటేశ్వరబాబుతో చర్చించారు. దళితులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందుతోందో అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితులందరినీ ఏకతాటి పైకి తీసుకు రావడానికి కషి చేయాలని కోరారు. ఇందుకోసం రాజకీయ పార్టీలకు అతీతంగా త్వరలో దళితులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇందుకు కోటేశ్వరబాబు అంగీకరించారు. దళితులందరినీ ఏకతాటిపైకి తీసుకు రావడానికి తనవంతు కషి చేస్తానని తెలిపారు.

'పట్టభద్రుడు' అంగట్లో సరుకు కాదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగడానికి పట్టభద్రుడు అంగట్లో సరుకు కాదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అన్నారు. విద్యావంతుల, వివిధ రంగాలలో నిష్ణాతులైన విశిష్ట వ్యక్తుల చేత దిగువ సభలో కొరవడిన చర్చను మరింత మెరుగ్గా కూలంకషంగా చర్చించడానికి ఉపయోగపడుతూ వచ్చిన ఎగువ సభను (శాసనమండలి) అరాచక శక్తులతో, అక్రమార్కులతో నింపేందుకు ప్రయత్నించిన జగన్మోహన్ రెడ్డి, అతని బంద శాసనసభ్యులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో దిమ్మ తిరిగేలా దెబ్బ కొట్టిన పట్టభద్రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజాస్వామ్య వాదులంతా వేల వేల వందనాలు సమర్పిస్తున్నారని ఉమేష్ పేర్కొన్నారు. సరస్వతీ దేవి మనస్సు క్షోభించేలా కనీసం అక్షరజ్ఞానం లేని వారికి పట్టభద్రులకు సమానంగా ఓటు హక్కు కల్పించి భారతీయ సమాజంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తలవంపులు తేవడంలో పాత్రధారులైన ప్రతి ఒక్క అధికారిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఉమేష్ డిమాండ్ చేశారు.

నాసిరకం రోడ్లతో కష్టాలు..!

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటగిరి-గూడూరు రోడ్డు మార్గంలోని వెంగమాంబ గ్రామ సమీపం వద్ద సీసీ రోడ్ల పనులు నాసిరకంగా చేయడంతో శనివారం రాత్రి లారీ ఇరుక్కుపోయి సుమారు మూడు గంటల పాటు రాకపోకలు స్పందించాయి. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. నడిరోడ్డుపై లారీ ఇరుక్కుపోవడంతో ఎటూ వెళ్లలేక ప్రయాణీకులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌ను సరిచేశారు.

IN THE COURT OF THE DISTRICT : CHITTOOR
I.A.No. 18 of 2022
A.S.No. 6 of 2020
O.S.No.521 of 2014
Prl.Senior Civil Judge, Chittoor

Between:
S.Rajendran,S/o Late Govindarajulu,
R/at Gandlakothuru Village
Kukkalapalle Post,Yadamari Mandal,
Chittoor District
… Petitioner/Appellant 2nd defendant
And:
1)Savithri W/o Nagaraja ..Plaintiff/Respondent
2)S.Shanmugam(Died)
3)Mallika W/o Late Shanmugam,
Hindu Aged about 52 years
4)Gopal S/o Late Shanmugam,
Hindu aged about 38 years
5)Jyothi D/o Late Shanmugam,
Hindu age about 37 years (D-5)
6) Anjali D/o Late Shanmugam,
Hindu aged about 36 years (D-6)
7) Revathi D/o late Shanmugam,
aged about 35 years (D-7)
All are residing at Gandlakothuru village,
Kukkalapalle Post,Yadamari Mandal,Chittoor District … **Respondents/Proposed Parties**
Sir
Please take notice to Respondents/ Proposed Parties 5 to 7 that,the above said matter is stands posted on **31-03-2023 at about 10-30 A.M** for your appearance hence you are requested to appear before above said Hon'ble court on the above said date file your objections if any either in person or through an Advocate or otherwise the matter will be decided ex-party
By order of the court.
Sd/- P.V.CHAKRAVARTHY REDDY
Advocate,Chittoor, Cell:9989653693
Date: 17-03-2023

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.573 of 2021
Between:
D.Krishna Reddy,
S/o D.Munirathnam Reddy
Hindu,Business,Aged about 48 years,
Residing at Vepanjeri Village & Post,
G.D.Nellore Mandal and Chittoor District
… Plaintiff
And:
1)A.Dhanunjaya Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu, Business,Aged about 40 years(D1)
2)A.Hemadri Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu,Business,Aged about 38 years(D2)
3)A.Balaji Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu,Business,Aged about 32 years(D4)
4)A.Balachandra Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu,Business,Aged about 30 years(D5)
All are Residing at Vepenjeri Village & Post,
G.D.Nellore Mandal,Chittoor District
...Defendants
Sir
Please take notice that,the above said matter is stands posted on **04-04-2023 at about 10-30 A.M** for your appearance hence you are requested to appear before above said Hon'ble court on the above said date file your objections if any either in person or through an Advocate or otherwise the matter will be decided ex-party
By order of the court.
Sd/- P.V.CHAKRAVARTHY REDDY
Advocate,Chittoor, Cell:9989653693
Date: 17-03-2023

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 343 of 2021
O.S.No.573 of 2021
Between:
D.Krishna Reddy,
S/o D.Munirathnam Reddy
Hindu,Business,Aged about 48 years,
Residing at Vepanjeri Village & Post,
G.D.Nellore Mandal and Chittoor District
… Petitioner/Plaintiff
And:
1)A.Dhanunjaya Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu, Business,Aged about 40 years(D1)
2)A.Hemadri Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu,Business,Aged about 38 years(D2)
3)A.Balaji Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu,Business,Aged about 32 years(D4)
4)A.Balachandra Reddy,
S/o A.Subramanyam Reddy,
Hindu,Business,Aged about 30 years(D5)
All are Residing at Vepenjeri Village & Post,
G.D.Nellore Mandal,Chittoor District
..Respondents/Defendants
Sir
Please take notice that,the above said matter is stands posted on **04-04-2023 at about 10-30 A.M** for your appearance hence you are requested to appear before above said Hon'ble court on the above said date file your objections if any either in person or through an Advocate or otherwise the matter will be decided ex-party
By order of the court.
Sd/- P.V.CHAKRAVARTHY REDDY
Advocate,Chittoor, Cell:9989653693
Date: 17-03-2023